# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.29-04-2006** శనివారము ఉదయం: **10.30** గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: **21-04-2006.**

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

**1/4** - ది.**24-03-06** మధ్యాహ్నము గం.**2.00**లకు జరిగిన ప్రత్యేక (బడ్జెట్), ది.**29-03-06** ఉదయము గం.**10.30** ని॥లకు జరిగిన సాధారణ; ది.**15-04-06** మధ్యాహ్నము గం.**3.00**లకు జరిగిన ప్రత్యేక (APURMS) మరియు ది.**15-04-06** సాయంత్రము గం.**4.00**లకు జరిగిన ప్రత్యేక (UGDS) సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/5** - విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని **122**వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

3/6 - ది.6.3.2006వ తేది గల శ్రీమతి యం.సుగుణ, సెకండరీ గ్రేడ్ టీచరుగా మన కార్పొరేషన్ వి.యం.ఆర్.ఆర్. యు.పి.స్కూల్ నందు పనిచేస్తున్నారు. తమ భర్త హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారనియు, తమ కుటుంబము కూడా అచ్చట ఉన్నందున తాము హైదరాబాద్ నగరపాలక సంస్థకు బదిలీను కోరుచున్నాననియు తెలుపుతూ తదుపరి చర్య తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

వారి యొక్క అర్జీను మానవతా దృక్పదంతో పరిశీలించి న్యాయం చేయవలసినదిగా కోరియున్నందున వారి అర్జీను బదిలీకు అభ్యంతరము లేదని ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి.కె3-21649/2006)
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.1027, తేది.29.3.2006 నందు పై అంశమును వాయిదా వేయడమైనది.)

4/7 - ది.18-2-2006న గల ప్రభుత్వము వారి లేఖ నెం.17375/K2/2005-2 మరియు ది.7-3-2006న గల నెం.11758/K2/2003/2002ల ద్వారా

1. గుడివాడ పురపాలక సంఘములో సెకండరీ గ్రేడు టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.వి.రమణ గారు తమ భర్త రైల్వేలో విజయవాడలో పనిచేస్తున్నారనియు తాము గుడివాడలో ఉన్నామనియు అందువలన తమను,
2. విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడులో జిల్లా పరిషత్ స్కూల్‌లో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.ఉషారాణి గారిని

విజయవాడ నగరపాలక సంస్థలో బదిలీ చేయవలసినదిగా కోరిన అర్జీల పై కౌన్సిలు వారి తీర్మానముతో పంపవలసినదిగా కోరియున్నారు. మన కార్పొరేషనులో ఖాళీగా పోస్టులు కలవు. అందువలన సదరు అర్జీలను అంగీకరిస్తూ తీర్మానము చేయవలసినదిగా కోరుచూ, వ్రాయబడిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.(ఆర్.సి.కె3-21372/2006)
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.1028, తేది.29.3.2006 నందు పై అంశమును వాయిదా వేయడమైనది.)

5/8 - కౌన్సిల్ వారి తీర్మానము నెం.119, తేది.18-7-2003 మరియు కౌన్సిలు తీర్మానము నెం.1, తేది. 28-4-2005 ద్వారా అసిస్టెంట్ కమీషనర్ల ప్రమోషనుకు ఫీడరు కేటగిరి అయిన అకౌంటెంటు / మేనేజరు పోస్టులలో పనిచేయుచున్న వ్యక్తులతో తయారు చేయబడిన కౌన్సిలు వారు ఆమోదించిన ప్యానల్‌లోని వారైన శ్రీ కె.సాంబశివరావు మరియు శ్రీ టి.ఏ.రామారావు గార్లు అసిస్టెంటు కమీషనర్లుగా పదవీ విరమణ చేసినందునను మరియు సదరు ప్యానల్‌లోని శ్రీ యన్.శ్రీరామ మూర్తి మరియు శ్రీ యమ్.జె.బి.పటేల్, అసిస్టెంటు కమీషనర్లు ది.31-7-2006న పదవీ విరమణ చేయుచున్నందుననూ, శ్రీ పి.గోపాలరావు, అసిస్టెంటు కమీషనరు-3గా పనిచేయుచూ, ది.28-02-2005న పదవీ విరమణ చేసినందుననూ ప్రస్తుతము సదరు అసిస్టెంటు కమీషనరు పోస్టు ఖాళీగా యున్నందుననూ, ది.1-08-2006వ తేది నాటికి రెండు అసిస్టెంటు కమీషనర్ల పోస్టులు ఖాళీలు ఏర్పడుచున్నందుననూ, సదరు పోస్టులను భర్తీ చేయుటకు ప్రస్తుతము ఫీడరు కేటగిరీ పోస్టులయిన అకౌంటెంటు / మేనేజరు పోస్టులలో పనిచేయు వ్యక్తులతో అసిస్టెంటు కమీషనరు పోస్టులకు ఈ క్రింది ప్యానల్ తయారు చేయడమైనది.

| వరుస నెం. | ఉద్యోగి పేరు | హోదా |
|---|---|---|
| 1. | శ్రీమతి బి.దమయంతి | అడిషనల్ అకౌంటెంటు |
| 2. | శ్రీ ఎ.మధుసూధనరావు | మేనేజరు మరియు వర్కింగ్ ఎరెంజిమెంటుపై అసిస్టెంట్ కమీషనరు-3గా పనిచేయుచున్నారు. |

పైన పేర్కొనబడిన శ్రీమతి బి.దమయంతి, అడిషనల్ అకౌంటెంటును ప్రస్తుతము ఖాళీగా ఉన్న అసిస్టెంటు కమీషనరు పోస్టులోనికి ప్రమోషనుపై నియమించుటకునూ మరియు ది.1-8-2006వ తేదికి వచ్చు అసిస్టెంటు కమీషనరు పోస్టుల ఖాళీలు భర్తీ చేయుటకు శ్రీ ఎ.మధుసూధనరావు, మేనేజరును ప్రమోషనుపై నియమించుటకు ప్రభుత్వము వారి అనుమతిని కోరుటకునూ ఆమోదము కోరుచూ కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి1-5788/93)

6/9 - ది.9-3-2006 తేది గల ఆర్.సి.నెం.4605/2006/జె3 లేఖ ద్వారా కమీషనరు మరియు డైరెక్టరు, మున్సిపల్ పరిపాలనా వారు, కృష్ణా జిల్లా ఎ.కొండూరు మండలం, కొత్తూరు గ్రామములో ఎలిమెంటరీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.లక్ష్మీగారు తమ భర్త పోలీసు శాఖలో విజయవాడలో పనిచేస్తున్నందున తమను స్పౌస్ కేసు క్రింద విజయవాడకు బదిలీ చేయవలసినదిగా కోరిన దరఖాస్తుపై మన కార్పొరేషన్ యొక్క అభిప్రాయమును కోరియున్నారు.

మన కార్పొరేషన్‌లో టీచరుల కొరత ఉన్నందున సదరు దరఖాస్తును పరిశీలించవచ్చును. సదరు విషయముపై తగు నిర్ణయము కొరకు కార్పొరేషన్ వారి ముందుంచుచూ తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.కె3-22261/2006)

7/10 - శ్రీ బి.హెచ్.ఎస్.పి.జానారెడ్డి, 56వ డివిజన్ కార్పొరేటరు గారు ది.9.11.2005వ తేదీన గల ప్రతిపాదనలో 56వ డివిజను వాంబే కాలనీ నందు గల కార్పొరేషన్ స్కూల్ నందు 7వ తరగతి నడపబడుచున్నదనియు దీనిని 10వ తరగతి వరకు హైస్కూలుగా అప్-గ్రేడు చేసి అదనపు తరగతి గదులను నిర్మించవలసినదిగా ప్రతిపాదించినారు. అందుపై కౌన్సిల్ రిజల్యూషన్ నెం.406, తేది.23.11.2005న ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

అందుపై అధికారులు పరిశీలించిన మీదట జె.డి.ఎమ్.ఎమ్.సి. యు.పి.స్కూల్, వాంబే కాలనీలో ప్రస్తుతము 1 నుండి 7వ తరగతి వరకు 14 సెక్షన్‌లకు 5గురు రెగ్యులర్ ఉపాధ్యాయులు మరియు 10 మంది విద్యా వాలంటరీ టీచర్లు పనిచేయుచున్నారు. హై స్కూల్‌లుగా అప్-గ్రేడ్ చేసిన ఎడల 10 మంది వాలంటీర్ల స్థానములో రెగ్యులర్ ఉపాధ్యాయులను నిర్మించవలసి ఉంటుంది. ప్రస్తుతము ఉపాధ్యాయుల కొరత ఉన్నది. భవిష్యత్తులో 2006 డి.ఎస్.సి. నిర్వహించి మన నగరపాలక సంస్థకు ఉపాధ్యాయులను నియమించిన ఎడల మాత్రమే రెగ్యులర్ ఉపాధ్యాయులను భర్తీ చేయగలము.

ప్రస్తుతము 5 తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. సర్వ శిక్షా అభియాన్ వారి నిధులతో పై అంతస్తు మరొక 5 తరగతి గదులు నిర్మించబడుచున్నవి. అవి పూర్తి అయినను ఇంకనూ 5 తరగతి గదులు కావలసి ఉంటుంది.

అంతేకాక ఆ పాఠశాలకు బాత్ రూమ్స్, కాంపౌండ్ వాలు నిర్మాణము మరియు వాచ్‌మెన్ ఏర్పాటు చేయవలసి ఉన్నది.

పై అంశము దృష్ట్యా పాఠశాలకు పూర్తి మౌళిక సదుపాయములు సమకూరే వరకు హై స్కూలు అప్-గ్రేడేషన్ చేయుటకు అవకాశము లేదని తెలియచేయడమైనది.

(ఆర్.సి.కె2-61061/2005)

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

8/11 - జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ (J.N.N.U.R.M) నిధులు రానున్న సందర్భముగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేయవల్సినదిగా కమీషనరును కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

9/12 - నగరపాలక సంస్థ కోట్లాది రూపాయలను వెచ్చించి క్రీడాభివృద్ధికై పలు నిర్మాణాలను చేపట్టింది. కాని నగరపాలక సంస్థ క్రీడా విభాగము సమర్ధవంతముగా పనిచేయకపోవుట వలన క్రీడలు అభివృద్ధి పధములో ముందుకు సాగడానికి దోహదపడుటలేదు. అందువలన నగరపాలక సంస్థ క్రీడా విభాగాన్ని (స్పోర్ట్సు సెల్)ను ప్రక్షాళన చేయవలసినదిగా కమీషనరును కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

10/13- నగరములో మధ్యలో ప్రవహిస్తున్న బందరు, రైవస్ మరియు ఏలూరు కాలువలు వ్యర్థాలతో నిండుతున్నాయి. దిగువ ప్రాంత ప్రజలు ఈ కాల్వల నీటినే సాగు కోసమే కాక, త్రాగేందుకు, గృహావసరాలకు వినియోగిస్తు వ్యాధులకు గురి అగుచున్నారు. కాలుష్యం బారినుంచి ప్రజలను రక్షిస్తామంటున్న హామీలు వ్యర్థమౌతున్నాయి. వ్యర్థ పదార్థాలు కాలువలోకి చేరకుండా, మురుగునీరు, కాల్వలోకి నేరుగా కలవకుండా నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగము చర్యలు తీసుకోవలసినదిగాను, కాలుష్య నివారణను పలుచోట్ల మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కోరాడ రామ్మోహనరావు, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>

11/14- విజయవాడ నగరములోని అన్ని డివిజన్లకు సబంధించిన క్రిమిటోరియం కృష్ణలంక 24వ డివిజన్‌లో ఉన్నది. ఈ క్రిమిటోరియం వద్ద కర్మల షెడ్డు లేకపోవడం, వర్షా కాలములో అస్తికలు భద్రపర్చుటకు, కర్మలు నిర్వహణకు అవసరమైన షెడ్డు లేదు. కావున క్రిమిటోరియములో ఉన్న ఖాళీ స్థలములో కర్మల షెడ్డు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

12/15- 23, 24వ డివిజన్లకి సంబంధించిన రజక వృత్తిదారులు కృష్ణలంక దోబి ఖానాలో బట్టలు ఉతికి జీవనం సాగిస్తున్నారు. వారికి దోబి ఘాట్స్‌లోని వాటర్ కుండీలు (తొట్లు) పగిలి పోవడంవలన తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున వెంటనే దోబి ఘాట్స్ తొట్లు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

13/16- కృష్ణలంక దోబి ఖానాలో మరుగుదొడ్లు లేకపోవడం వలన రజక వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. ముఖ్యముగా మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుచున్నారు. కావున దోబిఖానా స్థలములో 2 సీట్లు మహిళలకు మరియు 2 సీట్లు పురుషులకు మరుగుదొడ్లు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ జి.కోటేశ్వరరావు, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>

14/17- నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో శానిటేషన్ పనులు నిర్వహిస్తున్న డ్వాక్రా, సి.యం.ఇవై. కార్మికులకు ప్రస్తుతము ఇస్తున్న వేతనము రూ.58.22 పై. నుండి పెంచుతూ కార్మిక చట్ట ప్రకారముగా కనీస వేతనములు అమలు పర్చవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>

15/18- నగరములో మలేరియా, టైఫాయిడ్, అతిసారం, డైయేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వ్యాధులను, విష జ్వరాలను అరికట్టడానికి తగు చర్యలు తీసికోవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>

16/19- 36వ డివిజన్ నందు ఎక్కువ మంది యస్.సి., యస్.టి., బి.సి.మైనార్టీ కులాలకి చెందిన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు. మరియు మున్సిపల్ వర్కర్స్‌కి చెందిన రెల్లి కులస్తులు కూడా ఎక్కువగా ఉన్నారు. వీరందరూ 36వ డివిజన్‌లో శ్రీ మోటూరు హనుమంతరావు నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల యందు విద్యాభ్యాసం చేయుచున్నారు. విద్యార్థుల సంఖ్య కూడా ఎక్కువగా ఉన్నది. కావున శ్రీ మోటూరు హనుమంతరావు నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను అప్-గ్రేడ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ సిరిపురపు ఫిలిఫ్స్ గ్రిటన్, 18వ వార్డు: శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు, శ్రీ బుద్దా జగన్నాథం, 25వ వార్డు, శ్రీ మహదేవు అప్పాజీరావు,38వ వార్డు, శ్రీ పత్తి నాగేశ్వరరావు,28వ వార్డు, శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్,14వ వార్డు, శ్రీ రామాయణపు శ్రీనివాసరావు,11వ వార్డు మరియు శ్రీ నడకుదిటి సుబ్బరాజు,12వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన</u>

17/20- రాష్ట్రములో మన విజయవాడ నగరమునకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. మన విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని వున్న ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియములో ఆర్చరీ విభాగముల ద్వారా రాష్ట్ర విలు విధ్య క్రీడాకారుడిగా, స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఇండియాకు ఎంపికై డిసెంబరు, 2002న 32వ నేషనల్ గేమ్స్‌లో నేషనల్ గోల్డ్ మెడల్ సాధించిన మన విజయవాడ ఆర్చరీ క్రీడాకారుడు శ్రీ వెలకపల్లి ప్రేమ్‌కాంత్ మన నగర ఖ్యాతిని ఇనుమడింపచేసారు. అటువంటి వారికి నగరపాలక సంస్థ ఆర్థిక, హార్థిక సహాకారాన్ని అందించవలసిన ఆవశ్యకత ఉన్నది.

ప్రాచీన క్రీడ అయినటువంటి విలు విధ్య (ఆర్చరీ) క్రీడలో ఇప్పటి వరకు మన విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో వున్న ఆర్చరీ విభాగము నుండి అంచెలంచెలుగా ఎదిగి 13 గోల్డ్ మెడల్స్, 4 వ్యక్తిగత ఛాంపియన్‌షిప్స్ సాధించిన మన వెలగపల్లి ప్రేమ్ కాంత్ ఎంతో ఖరీదైన విలు విధ్య క్రీడలో మరింతగా రాణించి పథకాలు సాధించటానికి నగరపాలక సంస్థ ఆర్థిక తోడ్పాటును అందించవలసిన అవసరము వున్నది. అందువలన శ్రీ వెలగపల్లి ప్రేమ్‌కాంత్‌కు 2 లక్షల రూపాయలు ఆర్థిక సహకారము, ఇండ్ల స్థలము కేటాయించి ప్రోత్సహించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మాగంటి వెంకట నరసింహారావు, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

18/21- విజయవాడ నగరములో ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియము నందు ఒలంపిక్ భవన్ నిర్మించుటకు 1000 గజాల స్థలమును ప్రస్తుతం నిర్మాణములో ఉన్న జిమ్ భవనం ప్రక్కన (బందరు రోడ్డును ఆనుకొని) కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కోరాడ రామ్మోహనరావు, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

19/22- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఎలక్ట్రికల్ క్రిమిటోరియం 24వ డివిజన్‌లో ఉన్నది. క్రిమిటోరియం చిమ్నీ నుండి దుమ్ము, దూళి శవాలకి చెందిన అవశేషాలు కూడా చుట్టూ నివాస గృహాలలోనికి వెదజల్లబడుచున్నవి. దీనివలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు, భయాందోళనలకు గురి అవుచున్నారు. దీని నివారణకు గతములో అనేక విజ్ఞప్తులు అధికారులకి సమర్పించినప్పటికి పూర్తి రిపేర్లు చేయబడలేదు. కావున చిమ్నీ నుండి దుమ్ము, దూళి, శవాల అవశేషాలు వెదజల్లబడకుండా శాశ్వత నివారణా చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

20/23- విజయవాడ నగరములోని నగరపాలక సంస్థ ఖాళీ స్థలాలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.జారి చేసి ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చివేయడాన్ని వ్యతిరేకించాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను. (జి.ఓ.నెం.160)

21/24- విజయవాడ నగర సి.పి.ఐ., కార్యదర్శిగా పలు ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకునిగా ప్రజా సేవలో చిన్ననాటి నుండి సేవలు అందించి, అకాల మరణానికి గురి అయిన శ్రీ కొరగంజి శేఖర్‌బాబు గారిని గుర్తించుకోవడానికి వస్త్రలత ఆవరణలో ఖాళీ ప్రదేశము నందు పూర్తి సైజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది. విగ్రహానికి సంబంధించిన ఖర్చు యావత్తు భరించుకోవడానికి సిద్ధముగా ఉన్నామని తెలియచేయుచున్నాము.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

22/25- 74వ రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధముగా ప్రభుత్వ స్థలాలను యద్ధేచ్ఛగా ధారాధత్తం చేసే అధికారము గల జి.ఓ.నెం.160ను రద్దు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కలపాల అంబేద్కర్, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

23/26- 3వ డివిజన్‌లో ఫిలిమ్ కాలనీ దగ్గర నుండి యల్.ఐ.సి.కాలనీ వరకు సైడ్ డ్రైన్ లేదు. కావున క్రొత్తగా సైడ్ డ్రైన్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/27- 3వ డివిజన్‌లో ప్రస్తుతము యల్.ఐ.సి. కాలనీలో పనిచేయుచున్న డ్వాక్రా గ్రూపు వారు సింగ్ నగర్ నుండి వస్తున్నారు. వారు అక్కడ నుండి వచ్చి పని చేయాలి అంటే చాలా కష్టము అవుతున్నది. కావున వాళ్ళను మార్చి డివిజన్‌కు దగ్గరలో ఉన్న గ్రూపును కేటాయించగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

25/28- నగరపాలక సంస్థలలో ఎన్నికైన కౌన్సిళ్ళ అధికారాలను హరిస్తు కమీషనర్లకు అధికారాలు కల్పించి, ప్రభుత్వ నగరపాలక సంస్థ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే జి.ఓ.యం.యస్. నెం.160ను ఉపసంహరించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

26/29- ప్రజాపథం కార్యక్రమాలలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నగరపాలక సంస్థకు ప్రత్యేక నిధులు కేటాయించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

27/30- "ఇంటిగ్రేటెడ్ నావెల్ డెవలప్‌మెంట్ ఇన్ రూరల్ ఏరియాస్ అండ్ మోడల్ మునిసిపల్ ఏరియాస్ (ఇందిరమ్మ)" - ఇందిరమ్మ పథకాన్ని విజయవాడ నగరానికి కూడా వర్తింప చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు: –

28/31 – నగరంలో పెరుగుతున్న వివిధ రకాల విష జ్వరాల నిర్మూలనకు, సంబంధిత వ్యాధుల బారినపడి అనారోగ్యం పాలౌతున్న ప్రజారోగ్య పరిరక్షణకు సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

29/32 – ఇందిరా గాంధీ స్టేడియంలో వున్న వివిధ అసోసియేషన్‌ల రూమ్‌లకు అద్దె వసూలుచేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది. ఆయా సంఘాల స్వంత ఖర్చుతో నిర్మించుకొని వివిధ క్రీడలను ప్రోత్సహిస్తున్న అసోసియేషన్‌ల రూమ్‌లకు అద్దె వసూలు చేయాలన్న నిర్ణయం సమంజసం కాదు. కావున ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు: –

30/33 – నగరంలో వివిధ కుల వృత్తుల వారికి, వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి జీవనోపాధికై ఆర్థిక తోడ్పాటునందించేందుకుగాను వివిధ జాతీయ బ్యాంకుల సహకారంతో లబ్దిదారులను ఎంపికచేసి వారికి ఋణ సౌకర్యం కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్, 50వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు: –

31/34 – ఇందిరా గాంధీ మున్సిపల్‌స్టేడియంలో జిల్లా ఒలెంపిక్ అసోసియేషన్‌కి వున్న ఆఫీసు రూమును వేరే అవసరమునకు మార్చుతున్నందున, వేరే ఒక రూమును కేటాయించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

32/35 - Indian Institute of Homeopatic Physicians - Vijayawada Unit వారు నగరములో ఒక ఖాళీ స్థలం ఏర్పాటు చేయవలసినదిగా, అట్లు ఏర్పాటు చేసిన స్థలములో ఐ.యం.ఏ., సంఘం వారిలాగా, వారి స్వంత ఖర్చులతో ఒక హాలు నిర్మాణము గావించి, నగర ప్రజలకు, ప్రతి వారమును ఒక రోజు, ఉచితముగా వైద్య సహాయము అందజేసెదమని లోగడ కమీషనర్ గారిని కోరియున్నారు. కావున, యిందు విషయములో నగరపాలక సంస్థ పరిధిలో ఏదైనా ఒక ఖాళీ స్థలం కేటాయించి వారితో నగర ప్రజలకు వైద్య సేవలు మరియు యితర సేవా కార్యక్రమములు ఏర్పాటు చేయుటకు సముచితముగా భావించి స్థలం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, జోనల్ మేనేజర్ గారికి, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, విజయవాడ-10.
,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థ "కౌన్సిల్" వారి తీర్మానమునకు నకలు

అంశము నెం.24 తేది: 29-05-2006.

అంశము:-

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

విజయవాడ నగర సి.పి.ఐ., కార్యదర్శిగా పలు ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకునిగా ప్రజా సేవలో చిన్ననాటి నుండి సేవలు అందించి, అకాల మరణానికి గురి అయిన శ్రీ కొరగంజి శేఖర్‌బాబు గారిని గుర్తించుకోవడానికి వస్త్రలత ఆవరణలో ఖాళీ ప్రదేశము నందు పూర్తి సైజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది. విగ్రహానికి సంబంధించిన ఖర్చు యావత్తు భరించుకోవడానికి సిద్ధముగా ఉన్నామని తెలియచేయుచున్నాము.

తీర్మానము:- వస్త్రలత ఆవరణలో దక్షిణ పడమర భాగమున ఖాళీగా వున్న స్థలము నందు ఎటువంటి అడ్డంకులు కలగకుండా విగ్రహంను నిర్మించుటకు అనుమతించుచూ ప్రతిపాదన ఆమోదించడమైనది.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థ "కౌన్సిల్" వారి తీర్మానమునకు నకలు

అంశము నెం.21 తేది: 29-05-2006.

అంశము:-

శ్రీ మాగంటి వెంకట నరసింహారావు, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన
విజయవాడ నగరములో ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియము నందు ఒలంపిక్ భవన్ నిర్మించుటకు 1000 గజాల స్థలమును ప్రస్తుతం నిర్మాణములో ఉన్న జిమ్ భవనం ప్రక్కన (బందరు రోడ్డును ఆనుకొని) కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

తీర్మానము:- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన **1955** హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-**88(జె)** ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

oOo

శ్రీ ముసునూరి సుబ్బారావు, **2**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**33/36** – **2**వ డివిజన్ ఏ.పి.ఐ.ఐ.సి., కాలనీలోని ఎలిమెంటరీ స్కూలును అప్పర్ ప్రైమరీ స్కూలుగా అప్-గ్రేడ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**34/37** – **2**వ డివిజన్ పవర్ హౌస్ క్వార్టర్స్‌లో వున్న మున్సిపల్ స్కూలులో విద్యార్థులు ఎక్కువగా లేనందున అక్కడి నుండి స్కూలును కరెన్సీ నగర్‌కు మార్చవలసిందిగా కోరుచున్నాను. కరెన్సీ నగర్‌లో పేద విద్యార్థులు ఎక్కువగా వున్నందున మరియు అక్కడి నుండి విద్యార్థులు చాలా దూరం నడిచివెళ్ళి చదువుకొనుటకు ఇబ్బందిపడుచున్నారు. కావున అవసరంలేని చోట నుండి అవసరమైన చోటును అనగా కరెన్సీ నగర్‌నకు స్కూలు మార్చవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, **59**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**35/38**– నగరంలో వెంటనే ప్రసూతి ప్రయోజన పథకాన్ని వర్తించే విధంగా తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి పెన్మత్స దుర్గా భవాని, **53**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**36/39** – కాలువ బుడమేరు కట్టవాసులు తక్షణమే ఖాళీ చేయాలని కోరుతూ ఇరిగేషన్ శాఖ వారు ఇస్తున్న నోటీసులను నిలుపుదల చేయాలని, అనేక సంవత్సరములుగా నివాసముంటున్న కాలువగట్ల పేద ప్రజలను తొలగించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించి, తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రభుత్వ అధికారులను కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**37/40** – రేషన్ కార్డుల పంపిణీ ప్రకియలో భాగంగా పెరిగిన కార్డుల కనుగుణముగా డిపోలను పెంచనందు వలన కార్డు హోల్డర్స్, వారి కార్డులు ఏ పరిధిలో వున్నాయో, ఎక్కడ రేషన్ తెచ్చుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. కార్డుల పరిమితి కనుగుణముగా డిపోలను పెంచాలని, స్థానికముగా ఎక్కడి వారికి అక్కడే రేషన్ డిపోలను కేటాయించేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, **14**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**38/41**– విజయవాడ నగరపాలక సంస్థచే నడుపబడు పాఠశాలలకు పేరెంట్స్ కమిటీలువేసి, ఈ వేసవి అంటే మే, **15**వ తారీఖు నుంచి ఉపాధ్యాయులు, డివిజన్ కార్పొరేటర్‌తో కలసి వారి వారి డివిజన్‌లలో కార్పొరేషన్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే విధంగాను ప్రతి కార్పొరేషన్ పాఠశాలలో ఉన్నటువంటి సదుపాయాలను వినియోగించుకొనే విధానాన్ని ప్రజలకు తెలియజేయు కార్యక్రమాలు చేపట్టవలసినదిగా ప్రతిపాదనలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీ రావు , **38**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**39/42**– ఒన్‌టౌన్‌లోని కె.టి. రోడ్డు నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద మరియు గణపతి రావు రోడ్డు చేపల మార్కెట్ వద్ద ప్రజల సౌకర్యార్థం బస్ షెల్టర్‌లు ఏర్పాటు చేయుటకు స్వచ్ఛంధ సంస్థలకు అనుమతి మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**40/43–** **38**వ డివిజన్‌లో వున్న దూది ఫ్యాక్టరీ సందులో ఉన్న మెయిన్ లైన్ చెడిపోయి అనేక చోట్ల లీక్ అవుట వలనను మరియు అక్కడక్కడ మురుగునీరు వచ్చుట వలనను, అచ్చట ఆ లైను తొలగించి క్రొత్త పైప్ లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**41/44–** ఒన్ టౌన్‌లోని షేక్ రాజా హాస్పిటల్ వద్ద పేషెంట్ల సౌకర్యార్థం ఒక వాటర్ కూలర్‌ని స్థానికులు ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చినందువలన అక్కడ పేషెంట్లు మరియు ప్రజల సౌకర్యార్థం ఆ వాటర్ కూలర్‌ని ఏర్పాటు చేయుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:–

**42/45–** డ్వాక్రా, సి.యం.ఇ.వై., కార్మికులకు, స్కిల్డ్ కార్మికులకు ఇచ్చినట్లుగా వేతనాన్ని యిచ్చేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**43/46–** కృష్ణలంకలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభమైనాయి. డ్రైనేజి కనెక్షన్ తీసుకొనే వారు పటమట ప్రాంతానికి వెళ్ళి ట్యాక్స్ చెల్లించాలంటే ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి ఈ ప్రాంత ప్రజలకు వీలుగా **23**వ డివిజన్‌లో వున్న పన్నుల వసూలు కేంద్రములో ''డ్రైనేజీ ట్యాక్స్ కలెక్షన్ సెంటర్'' ను ప్రారంభించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.
**22, 23, 24** డివిజన్‌ల ప్రజలకు అందుబాటులో వుండే పన్నుల వసూల కేంద్రములో ''డ్రైనేజీ కలెక్షన్ సెంటర్''ను ప్రారంభించాల్సినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:–

**44/47–** మన నగరపాలక సంస్థలో యన్.యం.ఆర్స్ గాను, పార్ట్ టైం మరియు కంటింజెంట్ (ఫుల్ టైం మరియు పార్ట్ టైం) గా పనిచేయుచూ చనిపోయిన వారి కుటుంబములోని ఒక వ్యక్తికి ఉద్యోగ వసతి కల్పించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**45/48–** ది.**22-04-2006**న ఈనాడు దిన పత్రికలో మన మున్సిపల్ కమీషనర్ గారు కార్పొరేషన్‌కు సంబంధించిన అనేక వివాదాంశముల గురించి వివరించిన వాటిపై చర్చించి నిర్ణయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:–

**46/49–** కాల్వ గట్లపై ఉన్న ఇళ్ళను వారం రోజులలోగా తొలగించాలంటూ ఇరిగేషన్ శాఖ వారు యిచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించాలని, కాల్వ గట్ల ప్రజలను తొలగించకుండా వారి అభిష్టానికి అనుగుణముగా అక్కడే కొనసాగించాలని, కాల్వలో మురుగునీరు కలువకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**47/50–** నగరములోని చిరు వ్యాపారుల నుండి ఆశీళ్ళు వసూలు చేయుటకు పిలిచిన టెండర్లు రద్దు చేయాలని, చిరు వ్యాపారులను కాంట్రాక్టర్ల దోపిడీ నుండి రక్షణ కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**48/51–** నగరములోని కుటుంబాల నుండి ప్రతి నెలా చెత్త పన్ను వసూలు చేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించు కోవాలని చెత్త సేకరణకు ఎటువంటి పన్ను వసూలు చేయరాదని ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:–

**49/52–** నగరములోని 'ఇ–సేవా' కేంద్రాల నిర్వహణ వలన ప్రజలకు ప్రజాధనం నష్టం కలుగుచున్నది. కావున 'ఇ–సేవా' కేంద్రాల వలన కార్పొరేషన్‌కు ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

50/53- వివిధ రకాల పథకాలు, స్కీములపేరిట మరియు జి.ఓ.ల పేరిట నగర ప్రజలపై భారాలు వేసే ప్రక్రియల్ని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

51/54- స్వీపింగ్ మెషిన్‌ల వంటి మెషినైజేషన్ పేరుతో ఉద్యోగుల్ని నిరుద్యోగులుగా మార్చే ఆలోచనల్ని ఉపసంహరించుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

52/55- 1955వ సంవత్సరపు హైద్రాబాద్ కార్పొరేషన్ చట్టము నందలి 1981వ సంవత్సరపు విజయవాడ నగరపాలక సంస్థ చట్టము 23 ప్రకారం 29-10-1990 తేదీ గల జి.ఓ.యం.యస్. నెం.439 ఎం.ఏ., మరియు 18-10-1990వ తేదీ చట్టము 20/1989 ననుసరించి మరియు 16-5-92 తేదీ గల జి.ఓ. ఎం.యస్. నెం.293 ఎం.ఏ., ప్రకారం జోన్‌లవారీగా, సబ్-జోన్‌ల వారీగా చేయడమైనది.

సదరు జోన్‌ల ప్రకారం కృష్ణలంక ఏరియా పరిధిని 14వ జోన్ క్రింద ప్రకటించడమైనది. కానీ కృష్ణలంక ప్రాంతం నగరంలోని టూ టౌన్ ప్రాంతములో మిగిలిన వాటితో పోల్చితే అభివృద్ధి చెందని ప్రాంతముగా పేర్కొనాల్సి వుంది. స్లమ్ ఏరియాగా (అన్-నోటిఫైడ్ స్లమ్ గా) పేర్కొనాల్సి వుంటుంది. సమగ్రంగా అభివృద్ధి చెందని ప్రాంతాన్ని గతంలో ఎప్పటి నుండో అభివృద్ధి చెందిన ప్రాంతంతో సమానంగా జోన్ నెం.14లో చేర్చడం సమంజసం కాదు. కావున సదరు ఏరియా మొత్తాన్ని జోన్ నెం.14 'బి' క్రింద నోటిఫై చేసేందుకు మరియు రేట్లు సవరించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది. ప్రస్తుతం అమలు జరుపుతున్న విధానాన్ని సవరించి పై విధంగా మార్పు చేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ డి.వి.రమణబాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

53/56- విజయవాడ నగరపాలక సంస్థలో ఏదైనా ఒక నిర్మాణంచేసి, తరువాత అది అధికారుల తప్పిదం వల్ల లేదా ఇంజనీరుల తప్పిదం వల్ల పగలకొట్టడం లేదా కూలగొట్టడం లాంటిది చేయాల్సి వస్తే సంబంధిత అధికారుల లేదా ఇంజనీరుల నుంచి జరిగిన ప్రజా ధనం నష్టం మొత్తాన్ని రికవరీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మల్లికా బేగం, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

54/57- ది.26.10.2004న నగరపాలక సంస్థ కాళేశ్వరరావు మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నందు యస్.సి., మరియు యస్.టి., షాపులకు వేలం పాటలు పెట్టియున్నారు.

1. జి.ఓ.యం.యస్.నెం.836 యం.ఎ., తేది.4.12.1980,
2. జి.ఓ.యం.యస్.నెం.252, తేది. 2.4.1993,
3. జి.ఓ.ఆర్.టి. నెం.535, తేది.8.7.1998.

పై ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేలం పాటలను రద్దు చేయవలసినదిగాను, మరియు గతములో అనగా ది.26.10.2004న పాటలో పాల్గొన్న వార్కి వ్యాపారం చేసుకొనుటకు తగిన వాతావరణం కల్పించ లేకపోవుట వలన వారి యొక్క పాటలను రద్దుపరచి, వారు చెల్లించిన పైకం తిరిగి ఇవ్వవలసినదిగాను, సదరు షాపులను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం యస్.సి., యస్.టి., మరియు వికలాంగులకు షాపులు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ది.29-04-2006 శనివారము ఉదయము గం.10.30ని॥ లకు జరుగు**
**సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

**55/58-** మున్సిపల్ పరిపాలన మరియు అర్బన్ డెవలప్‌మెంట్ విభాగము వారు తమ మెమో నెం.5751/కె2/2006, ది.23-03-2006 తేది గల లేఖ ద్వారా జువ్వన్నపూడి మండల పరిషత్ ప్రైమరీ స్కూలు, పెదపారుపూడి మండల్, కృష్ణాలో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీ పి.భాను ప్రకాశరావు గారు తమ తల్లి తండ్రుల వైద్య చికిత్స కొరకు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ కోరియున్నారనియు సదరు దరఖాస్తుపై మన కార్పొరేషన్ వారి రిమార్కులను కోరియున్నారు.

ప్రస్తుతము మన కార్పొరేషన్‌లో టీచరుల కొరత వున్నందున సదరు దరఖాస్తును ప్రభుత్వము వారికి సిఫార్సు చేయు విషయముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కార్పొరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-23853/2006).

**56/59-** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్‌లో గల గ్రౌండ్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం.1 ప్రక్కన గల షాపును స్థాయీ సంఘము తీర్మానము నెం.463, తేది: 30-10-2003 ద్వారా శ్రీ ఆదర్శ మహిళా డ్వాక్రా గ్రూపు వారికి మిల్క్ పార్లర్ నిర్వహణ నిమిత్తము నెలసరి అద్దె రూ.1,333/-లు చొప్పున మూడు సంవత్సరముల కాలముపాటు అనగా ది.13-03-2003 నుండి 12-03-2006 వరకు లీజునకు ఇవ్వడము జరిగినది.

సదరు ఆదర్శ మహిళా డ్వాక్రా గ్రూపు వారు పొదుపులు చేయక నిబంధనలు ఉల్లంఘించినందున సదరు షాపును ది.3-02-2006న సీజ్ చేయగా శ్రీమతి ఎమ్.అనురాధ, ఆదర్శ మహిళా డ్వాక్రా గ్రూపులోని సభ్యురాలు వారి అర్జీ నందు వారి గ్రూపు సభ్యులు పొదుపులు సక్రమంగా చేయడం లేదన్న విషయముపై లీజు నిబంధనలు ఉల్లంఘించినందున షాపును సీజ్ చేసినారనియు, సదరు షాపు నిర్వహణ కొరకు పెట్టుబడి పెట్టినాననియు మరియు వారి కుటుంబమునకు వేరొక జీవనాధారము ఏమియూ లేదనియు ఈ సమయములో షాపు సీజ్ చేయటం వల్ల ఆమెకి ఎక్కువ నష్టము కలిగినదనియు, కావున సదరు షాపు నందు ఆమె వ్యాపారము చేసుకొనుటకు అంగీకరించవలసినదిగా కోరుచూ లక్ష రూపాయలు గుడ్‌విల్ మరియు మ్యుటేషన్ ఫీజుగా చెల్లించుటకు అంగీకరించుచూ సదరు మొత్తమును ది.14-02-2006న చెల్లించినారు.

కావున ఐ.జి.ఎమ్.సి. కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ షాపు నెం.1 ప్రక్కన గల షాపుకు ఆదర్శ మహిళా డ్వాక్రా గ్రూపును పేరు తొలగించి శ్రీమతి ఎమ్.అనురాధ గారి పేరున మార్పు చేయవలసినదిగా కోరుచూ సదరు విషయము స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది. దానిపై ది.25-02-2006 తేదీ గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.193 తీర్మానము నందు ఆఫీసు వారి ప్రతిపాదన తిరస్కరించుచూ సదరు విషయమై ఓపెన్ టెండర్ పిలిచిన తదుపరి నిర్ణయించవలసినదిగా మరియు ఈ విధమైన మ్యుటేషన్ కొరకు అప్లయి చేసిన గ్రూపులలో మహిళా గ్రూపులకు రిజర్వుచేయు షాపులు అన్నియు ఓపెన్ టెండర్ ద్వారా లీజుకిస్తూ వాటిపై వచ్చే ఆదాయము మహిళా అభివృద్ధి పథకముల క్రింద ఖర్చు చేయవలసినదిగా తీర్మానించియున్నారు. కావున ఈ విషయమై తగు నిర్ణయము తీసుకొనుటకు గానూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.ఎ8/2164/2003).

**57/60-** మున్సిపల్ పరిపాలన మరియు అర్బన్ డెవలప్‌మెంట్ విభాగము వారు తమ మెమో నెం.3544/కె2/2006-1, ది.23-02-2006 తేది గల లేఖ ద్వారా కృష్ణా జిల్లా, పమిడిముక్కల సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి ఎం.లలిత గారు తమ భర్త విజయవాడలో పనిచేస్తున్నారనియు తమను విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కోరియున్నారనియు సదరు దరఖాస్తుపై మన కార్పొరేషన్ వారి రిమార్కులను కోరియున్నారు.

ప్రస్తుతము మన కార్పొరేషన్‌లో టీచరుల కొరత వున్నందున సదరు దరఖాస్తును ప్రభుత్వము వారికి సిఫార్సు చేయు విషయముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కార్పొరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-25209/2006).

**59/62-** విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పాఠశాలలకు బదిలీ కోరుతూ జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ టీచర్లు గతములో పెట్టుకున్న దరఖాస్తులపై స్పౌస్ కేసు క్రింద ఎన్నుకొనబడిన దరఖాస్తుదారులు 26 మందిని ప్రభుత్వమునకు ఈ ఆఫీసు లేఖ ఆర్.సి.కె3-3014/2003, తేది.27-6-2005 ద్వారా సిఫార్సు చేయటమైనది.

వీరిలో కొందరు దరఖాస్తులపై ప్రభుత్వము వారి నుండి ఈ ఆఫీసు వారి రిమార్కులను కౌన్సిల్ ఆమోదముతో పంపవలసినదిగా కోరియున్నారు. వారి యొక్క వివరములు జతపరచిన జాబితాలో ఇవ్వడమైనది. పై 26 మంది ఉపాధ్యాయుల ధరఖాస్తులను ఇదివరకే సిఫార్సు చేసి యున్నందున, వారి ధరఖాస్తులను కూడా ప్రభుత్వము (ఎం.ఎ.డిపార్ట్మెంట్) వారికి సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనలను ఆమోదించవలసినదిగా కోరడమైనది (లిస్టు జతపర్చడమైనది). (ఆర్.సి.కె3-35968/2003).

**60/63-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు, రాష్ట్రములోని నగరపాలక సంస్థల యందు గల మున్సిపల్ ఆస్తులను (మార్కెట్లు, ఖాళీ స్థలములు మొదలగునవి) పి.పి.పి. మోడల్లో (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) మరియు బి.ఓ.టి. (బిల్డ్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్) విధానములో అభివృద్ధి చేసుకొను స్కీమ్‌ను ఆమోదిస్తూ అందులకుగాను సదరు నగరపాలక సంస్థల కమీషనర్ గార్లకు అధికారములు ఇస్తూ జి.ఓ. యం.యస్. నెం.160, తేది: 6-4-2006 గల ఆదేశములు జారీ చేసియున్నారు. కావున సదరు పై జి.ఓ.ను రికార్డు చేయుట కొరకు కార్పొరేషన్ వారి ముందుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి2-44542/2005).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ది.29-04-2006 శనివారము ఉదయము గం.10.30ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి తాడి శకుంతల,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ ముసునూరు సుబ్బారావు
4. శ్రీమతి అన్నే ప్రసన్న
5. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
6. శ్రీమతి నల్లూరి ఉషారాణి
7. శ్రీమతి కోనేరు రమాదేవి
8. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
9. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
10. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
11. శ్రీమతి కోగంటి విమలకుమారి
12. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
13. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
14. శ్రీ మాగంటి వెంకట నరసింహ రావు
15. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
16. శ్రీమతి కాజ సరోజ
17. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
18. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
19. శ్రీ అడపా శేషగిరి
20. శ్రీ దోనేపూడి కాశీనాథ్
21. శ్రీ కోరాడ రామ్మోహన రావు
22. శ్రీ బుద్దా జగన్నాథం
23. శ్రీ యలకల చలపతి రావు
24. శ్రీ ఖాదర్
25. శ్రీ పత్తి నాగేశ్వర రావు
26. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
27. శ్రీ తాజ్‌నోత్ దాసు
28. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
29. శ్రీమతి కోళ్ల సుధారాణి
30. శ్రీ షేక్ కరిముల్లా
31. శ్రీమతి సుఖమంచి శైలజ
32. శ్రీమతి చిలకా సలోమి
33. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
34. శ్రీ బోయి సత్యబాబు
35. శ్రీ మహదేవు అప్పాజీరావు
36. శ్రీమతి మల్లికా బేగం
37. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
38. శ్రీ కునుకు రాజశేఖర్
39. శ్రీమతి వీరమాచినేని లలిత
40. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
41. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
42. శ్రీ సామంతపూడి నరసరాజు
43. శ్రీ మీసాల రాజేశ్వర రావు
44. శ్రీ దోనేపూడి శంకర్
45. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
46. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
47. శ్రీ ఎరుబోతు రమణారావు
48. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
49. శ్రీ గోగుల రమణారావు
50. శ్రీ చిగురుపాటి బాబూరావు
51. శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
52. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
53. శ్రీమతి మురిపాల సత్యవతి
54. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు:-</u>

55. శ్రీ షేక్ నాసర్ వలి, యం.ఎల్.ఏ.,
    విజయవాడ పశ్చిమ నియోజక వర్గము

<u>కో-ఆప్టెడ్ సభ్యులు:-</u>

56. శ్రీ సంపర రామ మోహన రావు
57. శ్రీ కోరాడ విజయ కుమార్
58. శ్రీమతి చలపాటి లలితాదేవి
59. శ్రీమతి కడియం చారమ్మ
60. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

సంతాప తీర్మానములు :

1) నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మరియు ఎ.ఐ.టి.యు.సి., రాష్ట్ర కార్యదర్శిగా పనిచేయుచూ శ్రీ కొరగంజి శేఖర్‌బాబు గారు ది.01-04-2006న ఆకస్మికముగా మృతి చెందినారు. వారి మృతిపట్ల విజయవాడ నగరపాలక సంస్థ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసినారు.

2) స్వాతంత్ర సమరయోధుడుగా, రాజకీయ దురంధురుడు, బహుముఖ ప్రజ్ఞాశాలిగా శ్రీ సర్దార్ గౌతు లచ్చన్న గారు ది.19-4-2006న మృతి చెందినారు. ఆయన 1967లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా శ్రీకాకుళం నుంచి లోక్‌సభకు సోంపేట శాసన సభకు ఎన్నికైనారు. వారి మృతిపట్ల విజయవాడ నగరపాలక సంస్థ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసినారు.

1/4 - ధృవపరచడమైనది.

ధృవీకరణ అనంతరము ప్రశ్నోత్తరముల కార్యక్రమము సాగించుచుండగా, టి.డి.పి. సభ్యులు ఒక అంశమును లేవనెత్తి నిరసన తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

అనంతరము సి.పి.ఐ.(యం) సభ్యులు ప్లె-కార్డులు ప్రదర్శించుచూ మేయరు గారి పోడియం వద్దకు వచ్చి సభ నిర్వహణకు విఘాతము కల్గించినారు. అందుపై సభాధ్యక్షులు వారు ప్లె-కార్డులు చేబూనిన ఆరుగురు సభ్యులను అనగా -
1) శ్రీ కె.రామ్మోహన రావు, 2) శ్రీ బి.సత్యబాబు, 3) శ్రీమతి సిహెచ్.సుభాషిణి,
4) శ్రీమతి యం.సత్యవతి, 5) శ్రీమతి కె.సరోజ మరియు 6) శ్రీమతి కె.శ్రీదేవి గార్లను సభ నుండి సస్పెండ్ చేసినారు.

పై సభ్యులు సభ నుండి వెళ్ళిపోవలసినదిగా సభాధ్యక్షుల వారు పదే పదే చెప్పిననూ సభ్యులు సభ నిర్వహణకు ఆటంకము కలుగజేయుచున్నందున, సభను 1 గంట పైబడి వాయిదా ప్రకటించినారు.

విరామానంతరము సి.పి.ఐ.(యం.) సభ్యులు అందరు పోడియం ముందు భైఠాయించి, సభ నిర్వహణకు తీవ్ర ఆటంకము కలుగజేయుచున్నందున సభను మెజారిటీ సభ్యుల ఆమోదముతో నిరవధికముగా వాయిదా వేయడమైనదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

ది.29-05-2006 సోమవారము ఉదయం 10.30 గంటలకు వాయిదా వేయబడిన సమావేశమును జరుపుటకు సభాధ్యక్షులు గారైన మేయరు గారు తెలియజేసినారు.

<u>ది:29-04-2006 శనివారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము వాయిదా అనంతరము, ది.29-05-2006 సోమవారము ఉదయము 10.30ని॥ లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్</u>

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి తాడి శకుంతల,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరు సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
7. శ్రీమతి నల్లూరి ఉషారాణి
8. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
9. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
10. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
11. శ్రీమతి కోగంటి విమలకుమారి
12. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
13. శ్రీ బొడ్డు అప్పల నాయుడు
14. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
15. శ్రీ మాగంటి వెంకట నరసింహ రావు
16. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
17. శ్రీమతి కాజ సరోజ
18. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
19. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
20. శ్రీ అడపా శేషగిరి
21. శ్రీ దోనేపూడి కాశీనాథ్
22. శ్రీ కోరాడ రామ్మోహన రావు
23. శ్రీ బుద్దా జగన్నాథం
24. శ్రీ యలకల చలపతి రావు
25. శ్రీ ఖాదర్
26. శ్రీ పత్తి నాగేశ్వర రావు
27. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
28. శ్రీ తాజ్‌నోత్ దాసు
29. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
30. శ్రీమతి కోళ్ల సుధారాణి
31. శ్రీ షేక్ కరిముల్లా
32. శ్రీమతి సుఖమంచి శైలజ
33. శ్రీమతి చిలకా సలోమి
34. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
35. శ్రీ బోయి సత్యబాబు
36. శ్రీ మహదేవు అప్పాజీరావు
37. శ్రీ నూకల నాగేశ్వర రావు
38. శ్రీమతి మల్లికా బేగం
39. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
40. శ్రీ కునుకు రాజశేఖర్
41. శ్రీమతి వీరమాచినేని లలిత
42. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
43. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
44. శ్రీ సామంతపూడి నరసరాజు
45. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
46. శ్రీ మీసాల రాజేశ్వర రావు
47. శ్రీ దోనేపూడి శంకర్
48. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
49. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
50. శ్రీ ఎరుబోతు రమణారావు
51. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
52. శ్రీ గోగుల రమణారావు
53. శ్రీ చిగురుపాటి బాబూరావు
54. శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
55. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
56. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు:-</u>

57. శ్రీ షేక్ నాసర్ వలి, యం.ఎల్.ఏ.,
    విజయవాడ పశ్చిమ నియోజక వర్గము

<u>కో-ఆప్టెడ్ సభ్యులు:-</u>

58. శ్రీ సంపర రామ మోహన రావు
59. శ్రీ కోరాడ విజయ కుమార్
60. శ్రీమతి చలపాటి లలితాదేవి
61. శ్రీమతి కడియం చారమ్మ

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

<u>సంతాప తీర్మానములు :</u>

1) మాజీ కార్పొరేటర్ అయిన శ్రీ బుర్రి శామ్యూల్ గారు ది.29-04-2006న అనారోగ్యముతో మృతి చెందినారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ కౌన్సిల్ తెలియజేస్తూ తీర్మానించడమైనది.

**2)** భారతీయ జనతా పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులలో అగ్రగణ్యుడిగా, ఉజ్వల భవిష్యత్ ఉన్న నేతగా పేరుగాంచిన ప్రమోద్ మహాజన్ ది.**03-05-2006**న మృతి చెందినారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ కౌన్సిల్ తెలియజేస్తూ తీర్మానించడమైనది.

2/5 - ప్రశ్నలు - జవాబులు

3/6 - వాయిదా వేయుటమైనది.

4/7 - వాయిదా వేయుటమైనది.

5/8 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

6/9 - వాయిదా వేయుటమైనది.

7/10 - హైస్కూలుగా ఆప్‌గ్రేడ్ చేయుటకు నిర్ణయిస్తూ అందుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించవలసినదిగా తీర్మానించడమైనది..

8/11 - J.N.N.U.R.M. ద్వారా చేపట్టు వివిధ అభివృద్ధి కార్యక్రమములు అమలు పరచుటకు S.E. స్థాయీ అధికారులతో ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

9/12 - ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ కమిటీ వారికి రిఫర్‌చేయడమైనది.

10/13 - కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

11/14 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

12/15 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

13/16 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

14/17 - ఆమోదిస్తూ నిబంధనల ప్రకారము కమీషనర్ గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

15/18 - ఆమోదిస్తూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

16/19 - యు.పి. స్కూల్‌గా ఆప్‌గ్రేడ్ చేయుటకు నిర్ణయిస్తూ అందుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించవలసినదిగా తీర్మానించడమైనది.

17/20 - ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

18/21 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

19/22 - ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

20/23 - G.O.M.S. No.160 ని పునఃపరిశీలన జరిపి కార్పోరేషన్‌కు సంబందించిన ఖాళీ స్థలాలను B.O.T. పద్ధతిన గాని, పి.పి.పి. పద్ధతిని గాని అభివృద్ధి పరుచుటకు కౌన్సిలు అనుమతితో మాత్రమే చేపట్టే విధముగా జి.ఓ.లో మార్పు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

21/24 - వస్త్రలత ఆవరణలో దక్షిణ పడమర భాగమున ఖాళీగా వున్న స్థలము నందు ఎటువంటి అడ్డంకులు కలగకుండా విగ్రహంను నిర్మించుటకు అనుమతించుచూ ప్రతిపాదన ఆమోదించడమైనది.

22/25 - G.O.M.S. No.160 ని పునఃపరిశీలన జరిపి కార్పోరేషన్‌కు సంబందించిన ఖాళీ స్థలాలను B.O.T. పద్ధతిన గాని, పి.పి.పి. పద్ధతిని గాని అభివృద్ధి పరుచుటకు కౌన్సిలు అనుమతితో మాత్రమే చేపట్టే విధముగా జి.ఓ.లో మార్పు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

23/26 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

24/27 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

25/28 - G.O.M.S. No.160 ని పునఃపరిశీలన జరిపి కార్పోరేషన్‌కు సంబందించిన ఖాళీ స్థలాలను B.O.T. పద్ధతిన గాని, పి.పి.పి. పద్ధతిని గాని అభివృద్ధి పరుచుటకు కౌన్సిలు అనుమతితో మాత్రమే చేపట్టే విధముగా జి.ఓ.లో మార్పు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

26/29 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

27/30 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

28/31 - ఆమోదిస్తూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

29/32 - ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీ వారికి రిఫర్ చేయడమైనది

30/33 - కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

31/34 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

32/35 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

33/36 - యు.పి. స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయుటకు నిర్ణయిస్తూ అందుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించవలసినదిగా తీర్మానించడమైనది.

34/37 - విధ్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.

35/38 - ప్రతిపాదన ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

36/39 - ఈ అంశముపై గౌరవ ముఖ్య మంత్రి వర్యులు డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు సానుకూలంగా తగు నిర్ణయము ప్రకటించినందున ఈ కౌన్సిల్ ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తూ తీర్మానించడమైనది.

37/40 - ప్రతిపాదన ఆమోదించుచూ కలెక్టరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

38/41 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

39/42 - ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీకి రిఫర్ చేయడమైనది.

40/43 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

41/44 - కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

42/45 - ఆమోదిస్తూ నిబంధనల ప్రకారము కమీషనర్ గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

43/46 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

44/47 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

45/48 - ఈ అంశముపై తీర్మానము అవసరము లేదని భావించడమైనది.

46/49 - ఈ అంశముపై గౌరవ ముఖ్య మంత్రి వర్యులు డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు సానుకూలంగా తగు నిర్ణయము ప్రకటించినందున ఈ కౌన్సిల్ ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తూ తీర్మానించడమైనది.

47/50 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

48/51 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

49/52 - వాయిదా వేయడమైనది.

50/53 - వాయిదా వేయడమైనది.

51/54 - వాయిదా వేయడ్మైనది.

52/55 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడ్మైనది.

53/56 - ప్రతిపాదన ఆమోదించుచూ మేయరు గారి అధ్యక్షతన డిప్యూటి మేయరు గారు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు (ఇండిపెండెంట్ ఫ్లోర్ లీడర్‌తో సహా) మరియు ప్రతిపాదకునితో (శ్రీ డి.వి.రమణ బాబు) ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయుచూ తీర్మానించడ్మైనది.

54/57 - యస్.సి., యస్.టి. మరియు విగలాంగులకు షాపుల కేటాయింపునకు వేలంపాట నిర్వహించరాదని జి.ఓ.యం.యస్. నెం.836 తేది.4-12-1980, జి.ఓ.యం.యస్. నెం.252 తేది.2-4-1993 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.535 తేది.8-7-1998పై సూచించిన ప్రభుత్వ ఉత్తర్వులను దృష్టినందుంచుకొని ది.26-10-2004 న జరిగిన కాళేశ్వర రావు మార్కెట్ యస్.సి., యస్.టి. షాపుల వేలం పాటదారులు షాపులను స్వాధీనము చేసుకోనట్లయితే అవి రద్దుపరచి, అప్పటి పాటదారులు చెల్లించిన మొత్తములను వారికి తిరిగి యివ్వవలసినదిగాను మరియు నగరపాలక సంస్థ షాపులు కేటాయింపులు జరుగునప్పుడు యస్‌సి., యస్.టి., వికలాంగులకు ప్రభుత్వ ఉత్తర్వులు అమలు పరచవలసినదిగా తీర్మానించడ్మైనది.

55/58 - వాయిదా వేయడ్మైనది.

56/59 - ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్సులో గల గ్రౌండ్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.1 ప్రక్కన గల షాపుకు శ్రీ ఆదర్శ మహిళా డ్వాక్రా గ్రూపు పేరును తొలగించి శ్రీమతి యం. అనురాధ గారి పేరున మార్పు చేయవలసినదిగాను, లోగడ డ్వాక్రా గ్రూపులకు, సి.యం.ఇ.వై. గ్రూపులకు కేటాయించిన షాపులవారు కూడా మ్యుటేషన్ కోరుకున్నయెడల మ్యుటేషన్ ఫీజు లక్ష రూపాయలు వారివద్ద నుండి వసూలుచేసి పేరు మార్పు చేయవలసినదిగా తీర్మానించడ్మైనది.

పై తీర్మానముపై సి.పి.ఐ.(యం.), సి.పి.ఐ., మరియు టి.డి.పి. పార్టీల సభ్యులు తమ నిరసనను వ్యక్తంచేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

57/60 - వాయిదా వేయడ్మైనది.

58వ అంశము చేపట్టిన వెంటనే వాకౌట్ చేసిన సభ్యులు సభా హాలు నందు ప్రవేశించినారు.

58/61 - విజయవాడ నగరపాలక సంస్థ నందు విద్యుత్ సామర్థ్యము ఆదాచేయుచూ, వీధి దీపముల నిర్వహణ చేయు ప్రాజెక్టు అమలు చేయుటకు అనుమతిని మంజూరు చేయడమైనది.

ఓపెన్ బిడ్లనందు అత్యధికముగా విద్యుత్ ఆదాచేయుచూ విజయవాడ నగరపాలక సంస్థకు అత్యధిక భాగము ఆఫర్ ఇచ్చిన మెస్సర్స్ రియల్ ఎనర్జీ, సికింద్రాబాద్ వారి బిడ్‌ను ఈ క్రింది నియమ నిబంధనలతో ఆమోదిస్తూ,

తీర్మానించడమైనది.

"నియమ - నిబంధనలు"

1. ఫెర్ఫామ్స్ గ్యారంటీ రూ. 15 లక్షల నుండి రూ.50 లక్షలకు పెంపుదల చేయవలెను.
2. నగరంలో ఒక ప్రాంతమును ఎంపికచేసి ఈ విధానమును "పైలెట్ ప్రాజెక్టు" గా 3 నెలల కాలము అమలు జరిపి, పూర్తి సంతృప్తి చెందిన పిదప మాత్రమే కాంట్రాక్టును పొడిగించవలెను.
3. ఒక సంవత్సర కాలములో పూర్తి స్థాయిలో ఎక్విప్మెంట్ అమర్చి "కంప్యూటరైజ్డ్ కంట్రోల్ రూమ్" ఏర్పాటు చేసి "రిమోట్ సిస్టమ్" ద్వారా వీధి దీపముల నిర్వహణ చేపట్టవలెను.
4. 41.5 శాతము కంటే అధికముగా విద్యుత్ ఆదా అయిన యెడల ఆ అధిక మొత్తములో విజయవాడ నగరపాలక సంస్థకు 75 శాతముగా రియల్ ఎనర్జీ వారికి 25 శాతముగా పొందవలెను.
5. నిర్వహణకు సంబంధించి ఉపయోగించే పరికరాలు (బల్బులు ఇత్యాది) అత్యంత నాణ్యత కలిగినవి మరియు అధికారులు సూచించినవి మాత్రమే వాడవలెను.
6. విద్యుత్ నియంత్రణ చేసే విధానములో నగర ప్రజలకు ఏ విధమైన అసౌకర్యము కలుగరాదు.

పై తీర్మానము నందు సి.పి.ఐ.(యం.) సభ్యులు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టినారు :

1) ''నగరములో వీధి దీపాల నిర్వహణా బాధ్యత నగరపాలక సంస్థ మాత్రమే నిర్వహించుటకు విద్యుత్ సామర్థ్యము ఆదా చేయుటకు ఆరు నెలలపాటు పైలట్ ప్రాజెక్టు అమలు జరిపి తదనంతరము కౌన్సిల్ తగు నిర్ణయము గైకొనుటకు తీర్మానించడమైనది.''

పై సవరణ ప్రతిపాదనను శ్రీ సిహెచ్.బాబూరావు గారు ప్రతిపాదించగా శ్రీ డి.కాశీనాథ్ గారు బలపర్చినారు.

పై సవరణ ప్రతిపాదనపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణ ప్రతిపాదనకు అనుకూలముగా ఏడుగురు సభ్యులు మాత్రమే ఓటు చేసినారు. కావున సవరణ ప్రతిపాదన వీగిపోయినదని సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

పై తీర్మానము నందు సి.పి.ఐ. సభ్యులు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టినారు :

2) ''నగరపాలక సంస్థలో వీధి దీపాల నిర్వహణా బాధ్యత కార్పొరేషన్ మాత్రమే నిర్వహించాలని ఆపరేషన్ మాత్రము ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి అభ్యంతరము లేదని పైలట్ ప్రాజెక్టులో కూడా ఇదే విధానాన్ని కొనసాగించాలని సవరణ తీర్మానమును ప్రవేశపెట్టినారు.''

పై సవరణ తీర్మానమును సి.పి.ఐ. సభ్యులు శ్రీ పి.గౌతమ్ రెడ్డి గారు ప్రవేశపెట్టగా, శ్రీ డి.వి.రమణ బాబు గారు బలపర్చినారు.

పై సవరణ ప్రతిపాదనపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణ ప్రతిపాదనకు అనుకూలముగా పదమూడు మంది సభ్యులు మాత్రమే ఓటు చేసినారు.

పై రెండు అంశములలో ఓటింగ్ దృష్ట్యా, సవరణ ప్రతిపాదనలు వీగిపోయినవనియూ, తీర్మానము ప్రతిపాదన ఆమోదించడమైనదనియూ సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు ప్రకటించినారు.

59/62 - వాయిదా వేయడమైనది.

60/63 -G.O.M.S. No.160ని పునఃపరిశీలన జరిపి కార్పోరేషన్‌కు సంబంధించిన ఖాళీ స్థలాలను B.O.T. పద్ధతిన గాని, పి.పి.పి. పద్ధతిని గాని అభివృద్ధి పరుచుటకు కౌన్సిలు అనుమతితో మాత్రమే చేపట్టే విధముగా జి.ఓ.లో మార్పు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

మేయరు గారి ప్రకటనతో సమావేశము ముగిసినది.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.